

# సాధనవారి సంసారం

కృష్ణా సినీమాలో ఈ చిత్రాన్ని చూచే అవకాశం లభించింది. చిత్రంలో ప్రేక్షకులను నవ్వించే సందర్భాలు, కలవరపరిచే సంఘటలు చాలా వున్నాయి. ఈ చిత్రంకు ఆంధ్ర ప్రజాదరణ లభించడం ముదావహం. చిత్రంలో నాగేశ్వరరావు బాగా నటించాడు, లక్ష్మిరాజ్యం అమోఘంగా తన పాత్రను పోషించుకుంది. కథకుడు బ్రహ్మాండంగా విజృంభించి తన ప్రతిభను చూపి చిత్ర విజయానికి దోహదమిచ్చాడు.

ఈ చిత్రంలో దర్శకుడి ప్రతిభ ప్రదర్శితంకాలేదు. కెమేరావర్కు బాగానేవుంది. సౌండ్ అద్భుతంగావుంది. దక్షిణామూర్తి సంగీతం హాయిగా జనరంజకంగా వుంది. ఆ పిల్లలచేత పాడించిన పాటలోని సాహిత్యం చక్కనిది. దీని ట్యూన్ కూడా బావుంది.

పిక్చర్ కంతకూ జీవం పోసింది రేలంగి వెంకట్రామయ్య నటన. అతను నవ్వించి ప్రేక్షకులను ఆకర్షిస్తాడు. పుష్పలత ఆకారం బాగున్నా కంఠం ఘోరంగా వుంది. ఆమె సంభాషణలు వినలేక తల నొప్పి వచ్చింది ఎన్. టి. రామారావు మామూలుగా నటించాడు "సంసారం" సాంఘిక చిత్రం. అయితే హృదయాన్ని కలవరపరిచే సంఘటనలుండి సామాన్య ప్రేక్షకుడిని ఆకర్షించేట్టు చిత్రించబడింది కనుక ఆంధ్ర ప్రజానీకపు మన్ననలనందు కుంటూంది.

మంచి ఇతి వృత్తంగల కథలను చక్కగా చిత్రించితే ప్రజాదరణ లభిస్తుందని "సంసారం" నిరూపిస్తుంది.